క్లుప్తంగా

కుమార్‌నాయక్‌కు అవార్డు


భీముడి వేషధారణలో కుమార్‌నాయక్

కాశీబుగ్గ : ఒడిశా రాష్ట్ర నాటక దినోత్సవం సందర్భంగా బరంపురంలో ఆల్ ఒడిశా సీనియర్ ఆర్టిస్ట్ ఫెడరేషన్ నిర్వహించిన నాటక ప్రదర్శనల్లో ఉత్కలాంధ్ర రంగస్థల కళాకారుడు డాక్టర్ కుమార్‌నాయక్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. మహాభారతంలోని కురుక్షేత్ర సన్నివేశంలో భీమసేన పాత్ర వేసి ఉత్తమ భీమసేన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా కుమార్‌నాయక్‌ను శుక్రవారం పలువురు అభినందించారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ


ఉపకరణాలు అందిస్తున్న సోషల్ వర్కర్ తిరుపతిరెడ్డి

మందస: మండల కేంద్రం మందసలో దివ్యాంగులకు మథర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉపకరణాలు పంపిణీ చేశారు. విజయనగరానికి చెందిన గురుదేవ చారిటబుల్ ట్రస్టు సహకారంతో ఐదుగురు దివ్యాంగులకు చేతికర్రలు, నలుగురికి ఇయర్ రింగ్స్, నలుగురికి వీల్‌చైర్స్, పది మందికి ఆర్టీసీ బస్సు పాసులు, అంధునికి బ్లైండ్ స్టిక్, మరొకరికి కృత్రిమ కాలును సోషల్‌వర్కర్, వైఎస్సార్‌సీపీ నేత గిన్ని తిరుపతిరెడ్డి, చెరుకుపల్లి లక్ష్మణమూర్తి అందజేశారు. కార్యక్రమంలో మథర్ వాలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎం.భాస్కరరావు, వివేకానంద విద్యానికేతన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మృత్యుంజయేశ్వర ఆలయ ప్రతిష్టాపన


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు

కవిటి: మండలంలోని ముత్యాలపేటలో రూ.2.5 కోట్ల వ్యయంతో నిర్మించిన అమృతవర్షిణీ సమేత మృత్యుంజయే శ్వర, మోక్ష సీతారామ స్వామి సహిత ఆలయాల సమాహారం ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మహిళంతా కపాసుకుద్ది తీరం నుంచి పవిత్ర సముద్రజలాలను శోభాయాత్రగా తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో సంప్రోక్షణ క్రతువు నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం


శ్రీనివాసరావును సన్మానిస్తున్న సంఘ ప్రతినిధులు

సోంపేట: హైదరాబాద్‌లో ఇటీవల విశ్వగురు వరల్డ్ రికార్డ్స్–2024 అవార్డు అందుకున్న సోంపేట రోటరీ క్లబ్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావుకు సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శుక్రవారం సోంపేటలో సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దేవాడ మోహనరావు, దుద్ది వీర్రాజు, కార్యవర్గ ప్రతినిధులు బీన ఆనంద్, పొడుగు కామేష్, దుద్ది కృష్ణమూర్తి, దుద్ది బాలరాజు, బంజు లోకనాథం, తడక మాధవరావు, బల్ల జానకిరావు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు

టెక్కలి: పనిచేసే ప్రదేశాల్లో దిగువ స్థాయి మహిళా సిబ్బంది పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు ఉన్నాయని టెక్కలి ఇన్‌చార్జి సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు అన్నారు. టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ బి.సూర్యారావు, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, ఆర్‌ఎంఓ బి.మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో వైద్య శిబిరం

కోటబొమ్మాళి: మండలంలోని కొత్తపేట సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరం నిర్వహించారు. కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వై.పద్మజ, కార్యదర్శి పి.నిర్మల, ఎంఎల్‌ఓ తారకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దినకరా... శుభకరా!

రథసప్తమి సందర్భంగా శుక్రవారం ఆలయాలు, సాగర తీరాలు భక్తులతో కళకళలాడాయి. వేకువ జామునే సముద్రపు ఒడ్డుకు చేరుకున్న ప్రజలు ఇసుక తిన్నెలపై పాయసం వండి సూర్యదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యోదయ సమయాన సూర్య నమస్కారాలతో అభ్యంగన స్నానమాచరించారు.

– సాక్షి నెట్‌వర్క్


కవిటి: పుక్కళ్లపాలెం సముద్రతీరంలో సూర్యుడికి పూజలు చేస్తున్న మహిళలు


ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు సముద్ర తీరంలో సూర్యదేవునికి పూజలు చేస్తున్న భక్తులు


వజ్రపుకొత్తూరు రూరల్: సూర్య నమస్కారం చేస్తున్న భక్తులు



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవు బృందావతి బీచ్‌లో పరమేశ్వరుడి సైకత శిల్పం (ఇన్‌సెట్లో) టెక్కలిలో సూర్యనారాయణస్వామికి క్షీరాభిషేకం


టెక్కలి: సూర్యనారాయణస్వామి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు


కాశీబుగ్గ: అక్కుపల్లి శివసాగర్ తీరంలో పోటెత్తిన భక్తులు


ఇచ్ఛాపురం: శివానందగిరిపై త్రినాథస్వామిని తాకిన కిరణాలు


సోంపేట: బారువ తీరంలో భక్తుల సందడి


టెక్కలిలో మాజీ సైనికులు, గుడ్‌ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు


వజ్రపుకొత్తూరు: కిటకిటలాడుతున్న కంబాలరాయుడుపేట సముద్ర తీరం

వైఎస్సార్ సీపీ పాలనలోనే గ్రామాభివృద్ధి

సోంపేట/ఇచ్ఛాపురం/కంచిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని సోంపేట జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. పలాసపురంలో యాదవ కుల సంఘ భవన నిర్మాణానికి సర్పంచ్ తడక జోగారావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ శుక్రవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పొలాకి రమణమూర్తి, యాదవ కుల సంఘ ప్రతినిధులు అంబటి మాదవరావు, బండి తిరుపతి, పిన్నింటి కామేశ్వరరావు, విత్తనాల బైరాగి తదితరులు పాల్గొన్నారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీలోని 6, 17 వార్డులలో అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, వార్డు కౌన్సిలర్లు పరటి మంజులతరెడ్డి, టెంక లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, పార్టీ నేతలు పిలక సంతోష్, పరపటి కోటిరెడ్డి, ఎండీ షఫీ తదితరులు పాల్గొన్నారు. కంచిలి మండలం మఠం సరియాపల్లి బీసీ బాలుర వసతి గృహంలో గ్రామీణ తాగునీటి పథకం బోరు, వాటర్ ట్యాంక్ సిస్టమ్‌ను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి ప్రారంభించారు.

కార్యక్రమంలో సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, ఉపసర్పంచ్ బుడ్డెపు ఆనంద్, నల్లాన పెద్ది , బిసు గొడో, బొండాడల లక్ష్మీనారాయణ, నల్లాన ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ


ట్యాబ్‌లు అందజేస్తున్న సర్పంచ్ మదన్

పలాస: మండలంలోని బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, ప్రధానోపాధ్యాయులు ఎ.వీర్రాజు, పి.డి రామ్జీ తదితరులు పాల్గొన్నారు.

తొలగింపునకు గురైనా విధుల్లోనే..!

సంతబొమ్మాళి: మండలంలోని నౌపడ పంచాయతీ పాలనాయుడుపేట సీఎఫ్ పరపటి సుమలత అవినీతికి పాల్పడటంతో ఇటీవల తొలగించినా మళ్లీ విధులు నిర్వర్తించడం చర్చనీయాంశమైంది. సీఎఫ్ సుమలత రూ.2,40,000 తన సొంత ఖాతాలో వేసుకుని అక్రమాలకు పాల్పడటతంతో కొందరు కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశారు. దీనిపై వెలుగు అధికారులు విచారణ చేయగా రూ.2,40,000 అవినీతి చేసినట్లు గుర్తించి తీర్మానం చేసి సీఎఫ్‌ను తొలగించారు. ఆమె స్థానంలో ఇన్‌చార్జిగా సీతానగరం సీఎఫ్ తార సుధారాణికి బాధ్యతలు అప్పగించారు. ఇటీవల ఆసరా సొమ్ము పొదుపు ఖాతా నుంచి వ్యక్తిగత ఖాతాలోకి జమ చేసే పని నౌపడ స్టేట్ బ్యాంకులో సీఎఫ్ సుమలత చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. తొలగింపునకు గురైన వ్యక్తి పనిచేయడంపై మహిళ సంఘాల సభ్యుల నుంచి విమర్శలు నిపిస్తున్నాయి.

ఈ విషయమై నౌపడ స్టేట్‌బ్యాంక్ మేనేజర్ మధుసూదనరావును సంప్రదించగా వెలుగు ఏపీఎం సూర్యనారాయణ చెబితేనే సుమలతకు బ్యాంకులో ఆసరా సొమ్ము నమోదు చేయమని కంప్యూటర్ అప్పగించినట్లు తెలిపారు. దీనిపై ఏపీఎం సూర్యనారాయణ వద్ద ప్రస్తావించగా ఈ విషయంలో తనకు సంబంధం లేదని, తాను ఎవరికీ ఏమీ చెప్పలేదని, దీనిపై బ్యాంకు అధికారులతో మాట్లాడుతానని సమాధానం ఇచ్చారు.

నారాయణపురం వంతెన ప్రారంభం


నారాయణపురం వద్ద వంతెనను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

నందిగాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసి పాలన సాగిస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. నందిగాం మండలంలోని నారాయణపురం వద్ద వంశధార కాలువపై మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్స్ ప్లాన్ నిధులు రూ.కోటీ 58 లక్షలతో నిర్మించిన వంతెనను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందిగాం, వజ్రపుకొత్తూరు మండలాలకు ప్రధాన రహదారి అయిన నందిగాం–పూండీ రహదారిలో గతంలో వంతెన కూలిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయని, ఈ నేపథ్యంలో ప్రజల బాధలు గుర్తించి ప్రభుత్వం వంతెన మంజూరు చేసిందని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు ఇలాంటి అభివృద్ధి పనులు గుర్తించకుండా ప్రజలకు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కార్యక్రమంలో నందిగాం జెడ్పీటీసీ పేరాడ భార్గవి, ఎంపీటీసీ పూడి ఆశారాణి, సీదిరి శ్రీదేవి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, కణితి నారాయణమూర్తి, దట్టి తనూజ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో మాజీ సర్పంచ్ మృతి

వజ్రపుకొత్తూరు రూరల్: మండలంలోని గుళ్లలపాడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దువ్వాడ శార్వాణి(63) కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతి చెందారు. ఈమె 2013 నుంచి 2018 వరకు చినవంక సర్పంచ్‌గా సేవలు అందించారు. ప్రస్తుతం ఈమె కోడలు దువ్వాడ విజయలక్ష్మి సర్పంచ్‌గా కొనసాగుతుండగా కుమారుడు దువ్వాడ హేమబాబు చౌదరి వజ్రపుకొత్తూరు పీఏసీఎస్ చైర్మన్‌గా పని చేశారు. శార్వాణి మృతి పట్ల పలువురు నాయకులు శుక్రవారం సంతాపం తెలియజేశారు.

మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సాయం


సాయం అందిస్తున్న సభ్యులు

సంతబొమ్మాళి: వల్లేవలస గ్రామానికి చెందిన అల్లం కోటి అనారోగ్యంతో బాధపడుతుండటంతో మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అమెరికాలో నివాసముంటున్న శిర్ల కిరణ్‌కుమార్ శస్త్రచికిత్సకు సహాయం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి, సూరిబాబు, గేదెల శివారెడ్డి, అప్పన్న, జగదీష్, కంటయ్య, గౌరి, వెంకటరమణ పాల్గొన్నారు.

ఘనంగా తిలక్ పుట్టినరోజు వేడుకలు


మంత్రి సీదిరి, ఎమ్మెల్యే కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ సమక్షంలో కేక్ కట్ చేస్తున్న పేరాడ తిలక్


వేడుకలకు హాజరైన అభిమానులు

నందిగాం: వైఎస్సార్ సీపీ శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం నందిగాంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ హాజరై తిలక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు తిలక్, అతని భార్య నందిగాం జెడ్పీటీసీ పేరాడ భార్గవిలు అరసవిల్లి సూర్యనారాయణస్వామిని దర్శించుకుని వచ్చిన అనంతరం వేడుకలు ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అభిమానులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. నందిగాం మండల పార్టీ శ్రేణులు భారీ గజమాలతో తిలక్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీ, పొలిన శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫల్గుణరావు, జేసీఎస్ ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి, చిన్ని జోగారావు, అంబోడి విష్ణు, కురమాన ఉత్తంకుమార్, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బాల సంక్షేమ, రక్షణ కమిటీ ఏర్పాటు


మాట్లాడుతున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

మందస: మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా బాలల సంక్షేమం, రక్షణ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. మందస పట్టణంలోని ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైర్‌పర్సన్‌గా ఎంపీపీ డొక్కరి దానయ్య, సభ్యులుగా తహసీల్దార్ తిరుమలబాబు, ఎంపీడీఓ రఘుపతిరావు, ఎంఈఓ లక్ష్మణరావు, చైల్డ్ వెల్ఫేర్ పోలీసు అధికారి కె.శేఖర్‌రావు, మెడికల్ అధికారి ఎం.సంపతిరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.కాంతమ్మ, ఏపీఎం జి.ప్రసాదరావు, ఎన్‌జీఓ సభ్యుడు వై.హిమగిరి, యువజన సంఘం, ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సీహెచ్ రామలక్ష్మి, యాక్టివ్ గర్ల్ కె.లహరి, యాక్టివ్ బోయ్ కె.యశ్వంత్ నియమితులు కాగా, కన్వీనర్‌గా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కె.వసుంధరాదేవి వ్యవహరిస్తారు. ప్రతి రెండో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామని పీఓ తెలిపారు. కార్యక్రమంలో ఏఓ బూరగాన రుష్యేశ్వరరావు, సూపర్‌వైజర్ మంగమ్మ పాల్గొన్నారు.

కేంద్రం తీరుకు నిరసనగా ర్యాలీ

కాశీబుగ్గ/మందస/ వజ్రపుకొత్తూరు రూరల్/ టెక్కలి రూరల్/సోంపేట: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల పోరాటం చేసి బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. కేంద్రం తీరును నిరసిస్తూ పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్ సందర్భంగా కాశీబుగ్గ, మందస, నగరంపల్లి, టెక్కలి, సోంపేట తదితర ప్రాంతాల్లో వివిధ ప్రజా సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు న్యాయం చేయాలంటూ నినదించారు.

విద్యార్థినికి అభినందనలు


సోనియాకు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కృష్ణమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని ఎం.తోటూరుకు చెందిన సత్యసాయి హైస్కూల్ విద్యార్థిని ఎం.సోనియా రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ ఎస్.భానుతేజ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ టెక్కలిలో జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్‌లో 'సౌండ్ అండ్ లైట్ ఇమిటెడ్ డివైస్ టు రెడ్యూస్ ద ఎలక్ట్రికల్ షాక్ ఇన్ ద స్ట్రీట్ లైన్స్' అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్‌ను విద్యాశాఖ రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ సాహుకారి కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు కిరణ్‌కుమార్ లిమ్మాయి, హరిశ్చంద్ర సాహూలు విద్యార్థిని అభినందించి, ప్రశాంసాపత్రాన్ని అందజేశారు.

వలంటీర్లకు వందనం


కవిటి: అవార్డులు అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్సీ నర్తు రామారావు, నాయకులు


కంచిలి: మకరాంపురం, అంపురం, కేసరపడ పరిధిలో వలంటీర్లను సత్కరిస్తున్న ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి


కోటబొమ్మాళి: సత్కారం అందుకున్న వలంటీర్లతో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు

గ్రామ సచివాలయాల పరిధిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ సేవలు దేశానికే తలమానికమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం పలు మండలాల్లో వలంటీర్లకు సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్